This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

# 21T(A)

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి **15** నిముషాలు, జవాబులు వ్రాయడానికి **2.30** గం.లు కేటాయించబడింది.
2. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని జవాబు పత్రంలో వ్రాయాలి.
3. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చు.
4. **Map** మరియు **పార్టు–B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

### SECTION - I

**సూచనలు:**

*(i)* క్రింది **నాలుగు** ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **1** మార్కు. *4×1=4 marks*

1. 'అక్టోబరు పేదిమి' కి కారణాలేవి?

2. సగటు ఉష్ణోగ్రతలు 2°C పెరగడం వలన వచ్చే శతాబ్దం ఆరంభం నాటికి సముద్రమట్టం ఒక మీటరు పెరుగుతుంది. భూతాపాన్ని తగ్గించే చర్యలను సూచించే రెండు నినాదాలను రాయండి.

3. ఫెర్టిలిటీ శాతం 2 కి దగ్గరగా ఉంటే దాని అర్థం ఏమిటి?

4. రాచెల్ కార్సన్ పుస్తకం 'సైలెంట్ స్ప్రింగ్' ముఖ్య ఇతివృత్తం (Theme) ఏమిటి?


## SECTION - II

సూచనలు: *(i)* క్రింది **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **2** మార్కులు. *5×2=10 marks*

**5.** 'హిమాచల్ ప్రదేశ్‌లో పాఠశాల విప్లవం' గురించి మీరేమి గ్రహించారు?

**6.** దిగువ నీయబడిన గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




*(a)* ఏ సంవత్సరంలో స్త్రీ, పురుష నిష్పత్తి అత్యధికంగా ఉంది?


*(b)* భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగా ఉండటానికి గల కారణాలను పేర్కొనండి.

**7.** క్రింది పట్టికలో ఇవ్వబడిన సమాచారానికి ఒక 'పై' (Pie) చిత్రాన్ని (చిత్తుపటం) గీయండి. మీ పరిశీలనను రాయండి.

| రైతుల రకాలు | సాగుభూమి శాతం |
|---|---|
| చిన్న రైతులు | 48% |
| మధ్య తరగతి, పెద్ద రైతులు | 52% |

**8.** ''ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదనే'' వాక్యాన్ని ఎలా సమర్థించగలవు?

9. దిగువ పటాన్ని పరిశీలించి క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




(a) భారతదేశంలో మొదటిగా ఏ రాష్ట్రంలోకి ఋతుపవనాలు ప్రవేశిస్తాయి?

(b) ఋతుపవనాలు గుజరాత్‌లో ఎప్పుడు ప్రవేశిస్తాయి?

## SECTION - III

**సూచనలు :** (i) క్రింది **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(ii) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (internal choice) కలదు.

(iii) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు. *4×4=16 marks*

10. (A) ఏవేని నాలుగు భారతదేశ ప్రధాన భౌగోళిక స్వరూపాలను వివరించండి.

**(లేదా)**

(B) అంతర్జాతీయ వలస అనగా నేమి? అంతర్జాతీయ వలసకు దారి తీసిన పరిస్థితులు, ప్రభావాలు తెల్పండి.

11. (A) "సేవారంగం అభివృద్ధి చెందినా ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా పెరగటం లేదు. భారతదేశంలో సేవారంగంలో అనేక రకాల వ్యక్తులు ఉపాధి పొందుతున్నారు. ఒకవైపున బాగా చదువుకున్న, నైపుణ్యాలున్న వ్యక్తులకు ఉపాధి ఇచ్చే కొద్దిపాటి సేవలు ఉన్నాయి. ఇంకోవైపున చిన్న చిన్న దుకాణాలు నడిపేవాళ్ళు, మరమ్మత్తులు చేసేవాళ్ళు, రవాణా సేవలు అందించే వాళ్ళు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వాళ్ళ జీవనం అతికష్టం మీద సాగుతుంది, అయినా మరోదారి లేక ఈ సేవలలో కొనసాగుతున్నారు."

ప్రశ్న : "సేవారంగంలో పనిచేసే వారందరి జీవన పరిస్థితులు ఒకేలా లేవు." – వ్యాఖ్యానించండి.

**(లేదా)**

**(లేదా)**

**(B)** "అనేక రాష్ట్రాలలో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి, ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కావు. భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజులలో ఈ చట్టాలు రూపొందించబడ్డాయి. ఈనాడు బోరుబావులు వివిధ లోతుల నుంచి పెద్ద మొత్తంలో నీటిని తోడేసే పరిస్థితిలో ఉన్నాయి."

**ప్రశ్న:** భూగర్భ జలాల సక్రమ వినియోగం సమపంపిణీ గురించి వ్యాఖ్యానిస్తూ ఈ అంశంపై నీవు సూచించు మార్గాలు కొన్నింటిని పేర్కొనండి.

**12.** **(A)** పట్టణీకరణ పెరగడమంటే ప్రజల అవకాశాలు పెరగటం, ఆర్థిక కార్యకలాపాలు పెరగటం వంటివి ఒకటే కాదు. దానివల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయి. – పట్టణీకరణ పరిణామాలపై మీ వైఖరిని తెలియజేయండి.

**(లేదా)**

**(B)** "ఉత్పత్తిదారులు, కార్మికులపై ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు." దీనిపై నీ అభిప్రాయాలను తెలుపండి.

**13.** ఇవ్వబడిన భారతదేశ outline map లో ఈ క్రింది వానిని గుర్తించండి.

**(A)** (1) అతి తరుణ ముడుత పర్వతాలు

(2) త్రిభుజాకార పీఠభూమి

(3) అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం

(4) ద్వీపకల్ప నదులలో పెద్దనది

**(లేదా)**

**(B)** (1) మేఘాలయ రాష్ట్ర రాజధాని

(2) భారత ప్రామాణిక కాల రేఖాంశం

(3) కొంకణ్ తీరప్రాంతం

(4) ఛోటానాగపూర్ పీఠభూమి

This Question Paper contains 4 Printed Pages. **New Pattern**

# 21T(B)

## SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2 Hours 45 min.]** **[Maximum Marks : 40**

**సూచనలు :**

1. సరియైన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒక దానిని, CAPITAL LETTERS ద్వారా గుర్తించుము.
2. ప్రతీ ప్రశ్నకు ½ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

---

## Part - B

*Time : 30 minutes* *Marks : 10*

### SECTION - IV

**సూచనలు :** *(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు ½ మార్కు. *20×½=10 marks*

**14.** క్రింది వానిలో తప్పుగా జతచేయబడింది. [ ]

(A) కొంకణ్ తీరం – మహారాష్ట్ర

(B) కోరమండల్ తీరం – తమిళనాడు

(C) మలబార్ తీరం – కేరళ

(D) సర్కార్ తీరం – ఒడిశా

**15.** మానవ అభివృద్ధి నివేదికను ప్రచురించు సంస్థ ఏది? [ ]

(A) U.N.D.P. (B) IMF

(C) IBRD (D) WTO

**16.** క్రింది వారిలో వ్యవస్థీకృత రంగానికి చెందని వారు. [ ]

(A) తహశీల్దార్ (B) కమ్మరి

(C) బ్యాంక్ ఉద్యోగి (D) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

**17.** హిమాలయ ప్రాంత వేసవి విడిదిలలో లేనిది. [ ]

(A) గుల్మార్గ్ (B) డార్జిలింగ్

(C) కొడైకెనాల్ (D) నైనిటాల్

**18.** క్రింది వాటిలో దేని కొరకు IPCC సంఘం ఏర్పడింది? [ ]

(A) హరిత గృహ వాయువుల ఉద్గారాల తగ్గింపు.

(B) వాతావరణ మార్పు వేగం తగ్గించడం

(C) మానవ కారణంగా భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడం

(D) పైవన్నీ

**19.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యతా శాతం ఎంత? [ ]

(A) 82.14% (B) 65.46%

(C) 74.04% (D) 64.84%

**20.** హీత్రో అంతర్జాతీయ విమానాశ్రయం ఏ నగరంలో ఉంది? [ ]

(A) దుబాయ్ (B) లండన్

(C) బ్యాంకాక్ (D) బాగ్దాద్

**21.** జాతీయ జనాభా గణన ప్రకారం భారతదేశంలో ప్రతి .......... వ్యక్తి వలస వచ్చినవాళ్ళే. [ ]

(A) అయిదవ (B) రెండవ

(C) మూడవ (D) నాల్గవ

**22.** నీటిని అధికంగా తీసుకునే పంట. [ ]

(A) మొక్కజొన్న (B) సజ్జలు

(C) చెరకు (D) జొన్న

**23.** భారతదేశంలో ప్రపంచీకరణ ప్రభావాలు ఏవి? [ ]

*(i)* ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది.

*(ii)* కార్మికులు, ఉత్పత్తిదారులపై ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు.

*(iii)* బహుళ జాతి సంస్థల రాక

*(iv)* ఎంచుకోవటానికి ఎన్నో వస్తువులు లభిస్తున్నాయి.

(A) *(i), (iii)* మరియు *(iv)* మాత్రమే (B) *(ii), (iii)* మరియు *(iv)* మాత్రమే

(C) *(i), (ii)* మరియు *(iii)* మాత్రమే (D) *(i), (ii), (iii)* మరియు *(iv)*

**24.** సరి అయిన వాక్యాల్ని గుర్తించండి. [ ]

*(i)* భారత ప్రభుత్వం 2013లో జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని చేసింది.

*(ii)* జాతీయ పోషకాహార సంస్థ బెంగుళూర్‌లో కలదు.

*(iii)* రోజుకు పట్టణ ప్రాంతాల్లో 2100 కాలరీలు, గ్రామీణ ప్రాంతాల్లో 2400 కాలరీలు శక్తిని ఇచ్చే ఆహారాన్ని తీసుకోవాలి

(A) *(i)* మరియు *(ii)*
(B) *(ii)* మరియు *(iii)*
(C) *(i)* మరియు *(iii)*
(D) *(i)*, *(ii)* మరియు *(iii)*

**25.** చిప్కో ఉద్యమ లక్ష్యం కానిది. [ ]

(A) నేల, నీరు సంరక్షణ
(B) అడవుల రక్షణ
(C) పర్యావరణ పరిరక్షణ
(D) ఖనిజాల సంరక్షణ

**26.** మొత్తంగా సేంద్రీయ వ్యవసాయానికి మారాలని నిర్ణయించుకున్న మొదటి రాష్ట్రం. [ ]

(A) అసోం
(B) సిక్కిం
(C) అరుణాచల్ ప్రదేశ్
(D) త్రిపుర

**27.** భారతదేశంలో ఫెర్టిలిటీ రేటు 1961 నుండి 2011 వరకు [ ]

(A) క్రమంగా పెరుగుతూ ఉంది.
(B) క్రమంగా తగ్గుతూ ఉంది.
(C) మార్పు లేదు.
(D) పెరుగుతూ, తగ్గుతూ ఉంది.

* క్రింది పట్టికను పరిశీలించి **28–31** ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

**2013లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు**

| దేశం | తలసరి ఆదాయం (డాలర్లలో) | ఆయుఃప్రమాణం (సంవత్సరాలలో) | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 157 |

28. అత్యల్ప తలసరి ఆదాయం గల దేశం [ ]

(A) మయన్మార్ (B) బంగ్లాదేశ్

(C) శ్రీలంక (D) నేపాల్

29. ఆయుఃప్రమాణం ఒకే విధంగా ఉన్న దేశాలేవి? [ ]

(A) భారతదేశం, మయన్మార్ (B) మయన్మార్, పాకిస్తాన్

(C) బంగ్లాదేశ్, నేపాల్ (D) పాకిస్తాన్, భారతదేశం

30. అత్యధిక తలసరి ఆదాయం గల దేశం [ ]

(A) పాకిస్తాన్ (B) భారతదేశం

(C) శ్రీలంక (D) మయన్మార్

31. మానవ అభివృద్ధి సూచికలో ఒకే ర్యాంకును కలిగిన దేశాలేవి? [ ]

(A) భారతదేశం, పాకిస్తాన్ (B) మయన్మార్, బంగ్లాదేశ్

(C) బంగ్లాదేశ్, నేపాల్ (D) పాకిస్తాన్, బంగ్లాదేశ్

32. భవిష్యత్ తరాలకు నీటిని అందించాల్సిన దృష్ట్యా .......... [ ]

(A) జలవనరులను ప్రైవేటు ఆస్తిగా పరిగణించాలి.

(B) లోతైన బోరుబావులను త్రవ్వవలెను.

(C) నీటిని అధికంగా తీసుకునే పంటలు వేయాలి.

(D) జలవనరులను ఉమ్మడి వనరుగా పరిగణించాలి.

33. ఆహార భద్రతకు సంబంధించినవి. [ ]

(A) రేషన్ షాపులు (Ration shops) (B) మధ్యాహ్న భోజన పథకం

(C) అంగన్‌వాడీ కేంద్రాలు (D) పైవన్నీ